# దరఖాస్తులు ఆహ్వానం

సాక్షి, బెంగళూరు: విద్యాబోధనతో పాటు విద్యార్థులకు ఉత్తమ శారీరక, మానసిక ఆరోగ్య సూత్రాలను తెలియజేస్తున్న పాఠశాలల యాజమాన్యం నుంచి పరిశ్రమ హ్యూమానిటీ ఫౌండేషన్ సంస్థ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ మేరకు సంస్థ సీఈఓ సత్యా బోస్ ఆదివారం మీడియా ప్రకటన వెలువరించారు. బెంగళూరు పరిధిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు దరఖాస్తులను చేసుకోవడానికి అర్హులు. దరఖాస్తులు www.schoolhealthawards.comలో దొరుకుతాయి. పూర్తి చేసిన దరఖాస్తులను జనవరి 10లోపు పరిశ్రమ హ్యూమానిటీ ఫౌండేషన్, 1864, 3మెయిన్, సీ బ్లాక్, సహకారనగర్, బెంగళూరు-92కు పంపించాల్సి ఉంటుంది.